



కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

తెలుగు మీరా









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010002736

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఙవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

తెనుగు మీరా

ఇరువదెనిమిది పదములు—రాగతాళములతో

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారి

'పరిచయము' స్వరకల్పనలతో

రామచంద్ర కౌండిన్య

ఆంధ్ర హిందీ పరిషత్

హిందీ ప్రచార సభ హైదరాబాదు

పదసూచి

❁

సంఖ్య	పదము	పుట
౧	నేడు గోవిందుని విలిచితి నమ్మా	౧౭
౨	కనులలో కొలువుండురా, గోపాల	,,
౩	వలదోయి, వలదోయి, జోగీ, పోవ	౧౯
౪	జలదముగని జడిసితినే శ్యామ	,,
౫	కరుణించి మొరవిన రారా శ్యామ	౨౦
౬	వింతలు వింటివటే, చెలి	౨౩
౭	ఏ లీల ప్రభు గలియ గలనో, తెలియనే । నే	,,
౮	విరహిణి నే కునుకేని యెఱుగనే	౨౫
౯	నిదురన్న నేమో మఱచితినే, ప్రియుని	,,
౧౦	దరిసెనమే లేక నెఱనొచ్చెనే కన్ను	౨౭
౧౧	కూయి మానవె కోయిలా, ప్రియుబాణి	,,
౧౨	అమవస నెలగా కానేలరా	౨౯
౧౩	పన్ని పోయెనె యురులు మన మోహనుడర నేడు	,,
౧౪	ప్రేమ జేసిన వెట్టినే, నా బాధ	౩౧
౧౫	వెలితియే గనుపించెనే, ప్రియులేమి	౭౩
౧౬	పట్టి నందుకు సామి, పడతి మానముగాచు	,,
౧౭	వినగా నోతునె చెలి	౩౫
౧౮	కలికి, పానుపుజేరి కనుమూసితినో లేదో	౩౭
౧౯	అంపి రావింప రమ్మా	,,
౨౦	విన్న బోయెనె వీడు	౩౯

తొలి పలుకు

భారతీయుల జీవితము వివిధ భారతీయ భాషలలో మూర్తీభవించి యున్నది. ఈ భాషలను ఉపేక్షా భావముతో చూచుట వీని యందున్న భారతీయ జీవితమునే ఉపేక్షించుటయగును. మన దేశము యొక్క వివిధ భాషల సాహిత్యములలో వేల సంవత్సరముల భారతీయ జీవిత మిమిడియున్నది. ఈ భారతీయ జీవితమును, సంస్కృతిని తెలిసి కొనుట మన భావిభాగ్యోదయమునకు అత్యావశ్యకము.

భారత రాజ్యాంగ విధానములో అంతర రాష్ట్రీయావశ్యకతకై రాజ భాషగా హిందీ గుర్తింపబడినది. అయితే, ఎప్పటివరకు భారత దేశమందలి వివిధ భాషాసాహిత్యవేత్తల ఆచరణ రూపమైన సాహాయ్యము హిందీకి లభింపదో, అప్పటి వరకు హిందీభాష సాహిత్య సాంస్కృతిక దృష్టిలో ఉన్నతస్థాయిని పొందలేదు. కేవలము హిందీ ప్రాంతవాసులే హిందీ సాహిత్యవేత్తలని భావింపబడినచో హిందీ భాషాక్షేత్రము సంకుచిత మగుటెగాక ఆ సాహిత్యముగూడ విస్తృతము కాజాలదు.

భారతదేశములోని అన్ని భాషల సాహితీపరులును తమ సాహిత్యమున తమ మాతృభాషలో వెలువరించుటతోపాటు హిందీలో గూడ వెలువరించుచు, తమ భాషలతో పాటు దానికి గూడ సమాన గౌరవ మిచ్చుట భారత జాతీయ జీవిత వికాసమునకు దోహదము కాగలదు. అప్పుడే ప్రతి భాషలోనున్న ప్రముఖ రచయితల ప్రతిభ ఆ భాషలోనే పరిమితము కాకుండ, హిందీ ద్వారా సమస్త భారతావనిలోను ప్రకటితము కాగలదు. అందువలన సమస్త భారతీయ భాషా సాహిత్యములలో గల వివిధ రచనా విధానములను భావసంపదను సాహితీ పరులును కళావేత్తలును సులభముగా అర్థము చేసుకొని, ఒకే సాహిత్యమును, అనగా భారతీయ సాహిత్యమును సృష్టింప గలుగుదురు.

మన దేశములో అనేక భాషలు మాట్లాడబడుచున్నవి. వానిలో ముఖ్యమైనవి పదునాలుగు. కొన్ని భాషలలో అత్యుత్తమ సాహిత్యము

లున్నవి. ఒక్క దేశములోనున్న అట్టి సాహిత్యముల పరస్పర పరిచయము ఆ దేశపు జాతీయ జీవిత సౌధమునకు పునాదియనుటలో అతిశయోక్తి లేశమును లేదు.

పైనుదహరించిన లక్ష్యములను సాధించుటకే "ఆంధ్ర హిందీ పరిషత్తు"ను స్థాపించినాము. మన దేశములో నిటువంటిది యిదే ప్రథమ సంస్థయని చెప్పుటకు గర్వపడుచున్నాము.

పరిషత్తు-సాహిత్య ప్రకాశక మాల :

ఈ సాహిత్య ప్రకాశక మాల హిందీ తెలుగు సాహిత్యముల మధ్య సన్నిహితత్వమును ఐకమత్యమును పెంపొందించుటయనెడి లక్ష్యముతో స్థాపించబడినది. ఇది హిందీలోను తెనుగులోను ఉత్తమ సాహిత్య గ్రంథములను ప్రచురించును. ఉత్తమ రచయితలకు ప్రోత్సాహమిచ్చును దీనిని స్థాపించి కొన్ని మాసములైనప్పటికిని ప్రముఖులగు అయిదుగురు ప్రాచీన కవుల కొన్ని రచనాభాగములను "పంచామృతము" అను పేరుతో హిందీలో ప్రచురించినాము అది మా ప్రకాశకమాలలో ప్రథమ పుష్పము. ఈ "తెనుగు మీరా" ద్వితీయ పుష్పము. ఇది తెనుగులో నున్నట్లు ఆపేరే చెప్పుచున్నది.

అత్యున్నతములగు తమ ఆధ్యాత్మిక భావములచే దేశమును పునీతమొనర్చిన మీరావంటి భక్తులకు చరిత్రలో అంతగా స్థానము లేక పోయినను ప్రజలు మాత్రము వారిని మరువలేరు. వారి దివ్యస్మృతులు మానవ హృదయములో యుగయుగాలవరకు చెరుగని ముద్రలువైచును. అట్టి మీరా భక్తి భావనమును తెనుగు గీతికలలో ఆలపించి, ఆమె గాన మాధుర్యమును ఆంధ్రులకు రుచి చూపిన డాక్టర్ రామచంద్రయ్యగారి పరిశ్రమ నెంతయు అగ్గింతును.

ఆంధ్ర విశ్వవిద్యాలయము
వాల్తేరు
30-౧౨-౫౪

జి. సుందరరెడ్డి
జనరల్ సెక్రెటరీ.

నివేదన

నా చిన్ననాటి మాట. మా తండ్రి శ్రీ ఓరుగంటి వెంకట సుబ్బయ్యగారు న్యాయవాదులు, రామ భజనాపరమున దినదినము నగర సంకీర్తన మేగెడివారు. ఆ రోజులలో నా పుట్టువగుట నాకా దేవుని పేరిడినారు. నా కూహగల్గు నాటికి రామ భజనావసరముల తాత మిత్రులెత్తికొనగా నేనును ,,ఊరేగు'' వాడను. పితృసమాత్త మా భక్తి నేటికి రూపున వాసించినది.

మా తండ్రిదే అయిన దేశ సేవాపరము వారినేగాక మా తల్లి కీ॥ శే॥ మహాలక్ష్మమ్మను, కీ॥ శే॥ నాకగ్రజులు దర్శనశాస్త్రి, విద్వాన్ శ్రీ వెంకటేశ్వర శర్మ, బి. ఒ. ఎల్. ను నన్నును కారావాస మనుభవింపజేసినది. ఆ దేశసేవలో శేకుగ హిందీలోతుల తడవిన ఆ యన్న కారణముగ కొలది పాటియే యైనను హిందీ నాయొంట బట్టినది.

మా కుటుంబమున మొట్ట మొదలుగ కవితాంకురములు తొడవినది మా యన్న వెంకటేశ్వరుల కగ్రజులును నా ఆధుని కోన్నత విద్యాకు పాత్రపు శ్రీ వెంకట సుబ్రహ్మణ్యమున కనుజులను అగు శ్రీ వెంకట కృష్ణయ్యగారు. వారెరిగినదే విద్య. నన్నను గ్రహింపదలచి ,,సద్యఃపర నిర్వృతమే'' నన్ను కవితాంకమునకును శ్రీ అరుణాచల రమణాంతికమునకును జేర్చినారు.

ఇందరింతగా నోముగా, నేను నిమిత్తముగ, మీరా పదములు కొన్ని తెనుగున సట్లు తీరినవి. తొలింటి నా పూజా ఫలముగ, సరస్వతీదేవి చెవిచెంగలువ చిలుకరించిన మధువులు, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారి 'పరిచయము' 'స్వరకల్పన'లు నన్ను సుకృతిని జేసినవి. చిక్కని చక్కదనమునకెత్తిన వారి రచన మీరా పదముల నలరించుట మత్కృతి వైశిష్ట్యము. నా యెడవారికి గల్గిన యీయవ్యాజ వాత్సల్యమునకు దోహదము నా మిత్రము శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రిగారు. ''పరిచయమున'' వీరును కృతపరిచయులే.

ఈ పదముల గొన్నింటిని నేను వినిపింపగా తనిసి, శ్రీ జి. సుందర రెడ్డిగారు, నాకొఱిగింపకయే సంవిధానము నెమకి, ఆంధ్ర హిందీ పరిత్తువారి తొలి యత్నముగ నా కృతిని వెలుపరింప గారకులైనారు. కృతజ్ఞతతో నిండిన నాయెదపొంగు, హృదయస్పర్శి నాయంజలి వీరందరను తృప్తుల జేయునుగాక.

''ఎందరో మహానుభావులు
అందరికిని వందనములు''

ఆంధ్ర విశ్వవిద్యాలయము
వాల్టేరు
జయ సం॥ ఆషాడ శు॥ ౧ మి

మిూ రామచంద్ర కౌండిన్య

పరిచయము

శైశవ్య కవితావేశ మావరించిన నా చిన్నతనమందు ఎప్పుడో "మీరాబాయి" అను పేర చిన్న పద్యకావ్యము రచించి ప్రకటించి యుంటిని. నాటికి గాని నిన్న మొన్నటి వరకుగాని నాకు మీరాబాయి సంకీర్తనములతోఁగాని చరిత్రముతోగాని యెట్టి పరిచయమును ఉండలేదు. ఎవరో చెప్పగానో ఎక్కడనో చదువగానో తెలిసికొన్నది ఆ కథ. హిందీ భాషయందుగాని హిందూస్తానీ సంగీతమందుగాని నాకు గల పరిచయము అతిస్వల్పమగుటయే అందుకు ముఖ్యహేతువు. కొన్ని దినముల క్రింద శ్రీ ఓరుగంటి రామచంద్రయ్యగారు ఐదంపర్యముగా నా వద్దకువచ్చి యిందు ప్రకటితములైన, తాము తెలిగించిన మీరా పాటలకు పాడి వినుపించు వరకు నాయజ్ఞానపు నష్టమెంత గొప్పదో నాకవగతము కాలేదు. ఇప్పుడు అవగతమైనను- ఇఁక మీద నేను హిందీ భాషను నేర్చుకొనుట అసంభవము గనుక మీరాదేవి మూలకృతులను నేరుగా చదివిచూచు భాగ్యము నాకుండదు.

కాని ఆ నిర్వేదమున కవకాశము లేక చేసినారు రామచంద్రయ్యగారు. వారి తెలిగింపు స్వతః కమనీయముగా నున్నది. భాషాంతరీకరణములందు సామాన్యముగా కానవచ్చు అన్వయ క్లేశములు, అసాంప్రదాయికములైన నడకలు, అధ్యాహార కాంక్షలు ఛందస్సంకరములు మొదలైన అవలయము లిందెక్కడను కానరావు. మీరాబాయి తెలుగులోనే వీనిని రచించి యుండవచ్చు ననిపించును. భాషాంతరీకరణముగూడ ఒక విశిష్టమైన స్వతంత్రకళ యనుట ఇక్కడ గమనింపవచ్చును. మూల రచన యందలి సారమైన భావమును, ఆర్జవముతో ననుభవించు సహృదయత, దానిని తమదిగా తమ భాషలో పునశ్చర్వణగా భావించు శక్తి, స్వభాషా మర్యాదలు చెడనీయక దానిని పునస్సృష్టి చేయు స్వతంత్ర కావ్యకౌశలము—ఇవి గలవారికి మాత్రమే అట్టి రచన సాధ్యము.

ఈ రచన యింత హృదయంగమముగా నుండుటకు ఇంకొక ముఖ్య కారణమున్నది. మూలరచన గేయరూపము గనుక తెలిగింపు గూడ గేయముగానే సంతరించినారు రామచంద్రయ్యగారు. అందును అసలు గేయముల హిందూస్తానీ రాగతాళములలోనే ఈ తెలుగు రచనను బంధింపక, తమకు సన్నిహితమై ప్రియమైన కర్ణాటకపు వరుసలలోనే ఈ కూర్పు భావించి సాగించినారు. సింధుభైరవి, కమాసు మొదలైన కొన్ని రాగాలు పొత్తరాహాలైనా అవి మనలోచేరి మనవైపోయి యెంతో కాలమైనది. "తిలక్ కామోద్" ఒక్కటె ఇందు పచ్చి హిందూస్తానీ రాగమనుకోవచ్చు. కాని అదిగూడ, నేను 'యదుకుల కాంభోజి' యనియు, కొంతకాలము క్రింద 'ఎరుకల కాంబోది' అనియు, ఇంకను పూర్వ కాలమున 'తెలుగు కాంబోది' అనియు, పేర్కొన బడిన మన రాగమే ఉత్తరదేశము చేరి నామరూపాలు కొంచముగా మార్చుకొన్నది. కనుక అందు పరకీయ మనుభ్రాంతి మన కక్కరలేదు. మూలమైన మీరాదేవి రచనల రాగాతాళములే నేడును వాడుకలో నున్నవని యెవరును జెప్పలేరు. జయదేవుడు, పురందరదాసు ; మొదలగువారి గేయములవలెనే యివిగూడ భిన్నరుచి సంప్రదాయ జ్ఞానాదులకు లోగి ఎన్నో మార్పులు పొంది యుండక తప్పదు. కనుక ఇప్పటి మీరా పాటల హిందుస్తానీ సంప్రదాయ మునే తెలుగు రచనకును అతికించుట అర్థములేని పారవశ్యము. రామచంద్రయ్యగారు వహించిన యీ రాగతాళ రచనా స్వాతంత్ర్యము ఈ పాటలయందు మనకు ఆత్మీయతను సంపాదించి పెట్టినది. మరియు ఇందుపయోగించినవి గూడ ప్రస్తార సిద్ధములైన గణిత రాగతాళములు గావు; కేవలము పామర శ్రవణములను మాత్రము తృప్తిపరుచునట్టి, సంస్కారశుద్ధిలేనట్టి, యిప్పటి సినిమా వరుసలను గావు. మరి పరంపరా శుద్ధములై, గంభీర భావములను స్ఫురింపజేయగలిగి, ప్రాచీన వాగ్గేయ కారకు లాదరించిన రాగతాళము మార్గములే వీరిందాదరించిరి. తాళము లందును చతురశ్ర నడకకంటె ఖండ మిశ్రగతులు గల 'చాపు' తాళములే యీ పాటలలో ఎక్కువగా పరిగ్రహింప బడినవి. సమమైన

చతురశ్రమున కంటె విషమమైన ఖండ మిశ్రత్ర్యశ్రములందే దాక్షిణాత్యులమైన మనకెక్కువ ప్రీతి యనుట అనుభవ సిద్ధమైన విషయము. జాతీయమైన యీ అభిరుచికి, అభిమానమునకు, హేతువు నూహించుట సులభము కాదు, మరి అనుభవ రసికులకు తత్త్వమే కాని తర్కముతో పని యుండదు గదా.

మరి రామచంద్రయ్యగారి బుద్ధి విశ్వకళా పరిషత్తుల రాయిడిచే ఎంత నిశితమో అంత వారి హృదయము సహజమై ఆధ్యాత్మికచింతా వేదనలచే అర్ద్రమైనది. ఆ వేదనలే వీరిని శ్రీరమణ మహర్షి సన్నిధికి జేర్చినవి; ఆయన వాత్సల్యమును అనుగ్రహమును సంపాదించి ఇచ్చినవి; ఆ మహనీయుని మీద అసాధారణ భక్తిని గలిగించినవి.

"భగవాను నామంబు భజియించువేళ౯
గనులనశ్రులు గ్రమ్మఁ, గాసంతలోన
గర్వించి ననుబోంట్లు గలరె భక్తాళి
సుకృతులంచని చొక్కి సోలుచునుందు"
(రమణస్మరణ పు. ౧౫)

అని యొకచో వీరే వ్రాసిరి. ఈ అశ్రులు, చొక్కటలు, సోలుటలను ఎందరకో కావ్యరచనా కాలమందు మాత్రము వచ్చెడి అధ్యాసములు. వీరి కవి పరవశముగా అనుభవించి తీరవలసిన ఆంతరంగిక సత్వస్ఫురణలు. సాధారణ పండిత జీవితమును గూర్చి.

"పదము పదము పదము పదజాలమే కాని
హృదయ బాధ సుంతయేని లేదు,
వ్యథ యెఱుంగలేని బ్రదుకువ వ్యర్థమ్మురా
రమణలీల లెఱుఁగ రావె మనస!"
(రమణస్మరణ. పు. ౨౮)

అని వీరు నిర్వేదపడినారు. కనుకనే మీరాదేవి పాటలలో

అచ్చముగా ప్రతిఫలించు అపురూపమైన ఆమె హృదయవేదనను ఈ తెలుగు రచనకెత్తిపెట్టి మనకందీయ గలిగినారు. కాబట్టి అట్లు చేయుటలో మూలరచనయందలి శబ్దార్థముల విశిష్టతను పూర్తిగా వీరు మార్చి తెచ్చినారా, లేక కొన్నిటిని వదలి మరి కొన్నిటిని సొంతముగా కలిపినారా, అందువలన అసలు రచనకు విరుద్ధములైన విషయములేమైనను ఇందుచేరుకొన్నవా ఇత్యాది ప్రశ్నలు నావంటి వట్టి తెలుగు వారికి కలుగు నవకాశము గాని అక్కరగాని ఉండదు. హిందీ మూలముతో గూడ ఇరుగు పొరుగులుగా తెలుగు పాటలను ముద్రించినారు గనుక ఉభయ భాషావిశారదులు రెంటి సారస్యవైరస్యములను చర్చించుకొన వచ్చును. హృదయవేదనా ప్రధానమైన సారస్వత మందు నా దృష్టిలో అది శుష్కమైన బహిరంగ చర్చ.

పాటలలో సామాన్యముగా కానవచ్చు యతి, ప్రాస, పల్లవాను పల్లవ చరణాల పరస్పర సంబంధము మొదలగు సంప్రదాయాలను ఇచట వీరంతగా పాటింపలేదు; యథావకాశముగా యథానుకూలముగా నిర్వ హించుకొన్నారు. ఇట్లే ఈ పాటల భాష గూడ. సామాన్య పద సారస్వత సంప్రదాయమునకు కొంత విరుద్ధముగా, ప్రాచీనమై సంస్కృతమైన తెలుగుగానే యేర్పడినది. కాని పై సంప్రదాయములన్నియు ఇంకను 'శాస్త్రపు' అంతస్తు కెక్కియుండలేదు గనుక ఈ రచనా స్వాతంత్రిత యెవరికిగాని ఉద్వేజకము కానక్కరలేదు. మరి ఈ అసామాన్యత మీరాబాయి భావములందలి యసామాన్యతతో చక్కగా అతుకొని పోయినదనియే చెప్పవచ్చును. భావములు తమవైనప్పుడు గూడ గౌణముగానే యుండక తీరని ఈ నియమాలు పరభావ పునశ్చర్వణా పారవశ్యమందు రచయిత దృష్టిలో ఇంకను దుర్బలములు కాక మానవు. రామచంద్రయ్యగారు ఈ రచనయందు సాధించిన చక్కని చిక్కదనమున కీశైథిల్యము ఒక యలంకారముగానే పరిణమించినది.

రామచంద్రయ్యగారు ఈ పాటలను పాడి వినిపించినప్పుడు వీనిని స్వర తాళములతో ప్రకటించుట మేలని చెప్పితిని. ఆ కైంకర్యమును

వారు నాకే ప్రీతితో నిచ్చినందున ఈ పాటలను యథాశక్తిగా ఆ రెంటిని సూచించితిని. గమక ప్రధానములగు కర్ణాటక రాగముల స్వరూపమును స్వర రూపములతో పూర్ణముగా వెలువరుచుట యసాధ్యము. సంగీత కళలో వ్యుత్పన్నులైన 'వాసనాపరిపక్వబుద్ధులకు' ఇందలి సూచనలు చాలునని నా నమ్మకము. స్వరపరచుటలో ఇందాశ్రయింపబడిన పద్ధతి మనదేశమందలి బయకారులందఱును అంగీకరించినదే.

ఇది చాలక ఉపోద్ఘాతము గూడ వ్రాయవలెనను వారి నిర్బంధ ప్రణయమును తప్పించుకొనేరక యీ నాల్గు మాటలు వ్రాసితిని.

ఇక స్వచ్ఛందముగా మీరాబాయి కథను వ్రాసిన నేను ఈ సందర్భమున ఆ మహనీయురాలి సత్యచరిత్రము నుల్లేఖించుట ధర్మము కాని నాకా వివరము లేమియు తెలియవు నా మిత్రులు ఆంగ్ల సంస్కృతాంధ్ర హిందీభాషా పరినిష్ఠితులు శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రి గారు వానిని తెలిపిరి. ధన్యవాదములతో వారిచ్చిన ఆ చరిత్ర విషయముల నిందనువాదము చేయుచున్నాను :

"ఆళ్వారుల కంఠనాళముల నుండి వెలువడిన విష్ణుభక్తి సుధాస్రవంతి దక్షిణభారతమునే గాక శ్రీ రామానుజులు నింబార్కులు విష్ణుస్వామి మొదలగు నాచార్య పురుషుల, వారి శిష్యప్రశిష్యుల, అమృత బోధనుల ద్వారా ఉత్తరభారతమును గూడ పవిత్రము నొనరింప సాగెను. కాగా కాశిలో శ్రీ రామానందులు తమ ద్వాదశశిష్య వర్గము ద్వారా జాతి ప్రాధాన్యము నిరసించి 'హరిని భజించువాడే హరికైన వాడు' అని చాటుట కారంభించిరి. వంగదేశమున శ్రీ చైతన్యప్రభు శిష్యులగు రూపసనాతన. జీవగోస్వాములు మధుర భక్తిని ప్రసారితము గావించుచుండిరి. ఏది యెట్లైనను ఆభక్తి ప్రవాహములు రాజస్థానము నందలి మరుభూములలో ప్రభావరహితముగా ఇంకిపోవుచుండెను. మీదు మిక్కిలి నాటి రాజస్థాన వీరులు రక్తమున వసంతోత్సవమాడి తమ జన్మములు కృతార్థములయ్యెనని భావించుచుండిరి. రాజస్థానము భక్తి ధర్మము

నకు అగ్ని పరీక్షగా 'జౌహర్' గుండముల నేర్పాటు చేసికొనెను. అట్టిచో ప్రస్తర ప్రదేశమున పచ్చిక బయలు మొలచినట్లు అవతరించి, రాజస్థాన సామాన్యజనుల శుష్క జీవితములను భక్తి ప్రవాహమున జీవన రసస్నిగ్ధముగా నొనరించిన తపస్వినీమణి మీరా.

మీరా జీవిత స్రవంతి మూడు పాయలు : (౧) జన్మ మొదలు వైవాహిక జీవనము వరకు. (౨) భక్తి పథమున ప్రవేశించి సంఘ సంఘర్షణల రాటుదేరి లోకభావనల నతిక్రమించుట. (3) మాధుర్య భావమున చరమస్థితిని ప్రాపించుట.

మేడ్తా రాజ్యాంతర్గతమైన కుడ్కీ గ్రామమున రాథోరు రావు దూదా పుత్రుడగు రత్నసింహునికి మీరా జనించెను, జనన కాలము ౧౫౫౯-౬౦ విక్రమ శక ప్రాంతము ¶ తల్లి చిన్నతనమువనే గతించెను. తాతయైన దూదా చతుర్భుజదేవుని భక్తుడు. తల్లి చనిపోయిన పిమ్మట మీరా తాతగారి యొద్ద పెరిగెను. రావు వీరమదేవుని జ్యేష్ఠ పుత్రుడగు జయమల్లునితో ఆమె చిన్నతనపుటాట పాటలు వెలసినవి. అప్పటి శ్రీ రాధాకృష్ణుల పెండ్లియాటలతో మీరా యెప్పుడు తానై 'గిరిధర గోపాలుని' వరించుకొన్నదో చెప్పలేము. ౧౫౭౨ విక్రమ శక వత్సరమున రావు దూదా గతింపగా వీరమ దేవుడు శాసకుడయ్యెను. ౧౫౭3 లో మీరాకు మేవాడ ప్రభువగు రాణాసాంగా (సంగ్రామసింహ) జ్యేష్ఠ కుమారుడగు భోజరాజుతో వివాహము సంపన్నమయ్యెను, కాని యా సౌమంగల్య జీవిత మామెకు

¶ ఇందభిప్రాయ భేదములు గలవు :

౧౫౬౦ విక్రమ సంవత్సరమని వ్రజరత్నదాసు

౧౫౫౪ విక్రమ సంవత్సరమని భవానిశంకర ద్వివేది

౧౫౭3 విక్రమ సంవత్సరమని రామచంద్ర శుక్ల

౧౫౫౯-౬౦ విక్రమ సంవత్సరమని డాక్టరు కృష్ణలాలు

చాల కాలము సాగలేదు. ౧౫౧౦ ప్రాంతమున భోజరాజు మరణించెను. పిమ్మట మీరా భక్తి ప్రభావము స్వచ్ఛందముగా రాజపుత్రి స్థానమున ప్రవహింప సాగెను. వీరమదేవుని రాజ్యాధికారులు నిష్కల్మషమైన మీరా జీవిత ప్రవాహము నడ్డగించి కలుషితముజేయ ప్రయత్నించిరి. అసలే స్త్రీ; అందులో విధవ మీదు మిక్కిలి రాజవంశము, ఒక దాని కంటె వేఱొకటి బలవంతమై యామె మార్గము నవరోధింప ప్రయత్నించినవి. కాని యీ యడ్డంకులచేత ఆమె హృదయము విచలితము కాలేదు. మొగలుల సామ్రాజ్యబలమును వణకించు రాజపుత్ర శక్తి మీరా హృదయ ధైర్యము ముందు వృధయయ్యెను. ౧౫౩౦ లో ఆమె వీరమదేవునాజ్ఞకు లోగి మేవాడును వదలిపెట్టెను. ౧౫౩౨ లో గిరిధర గోపాలుని లీలామానుష క్రీడారంగమగు బృందావనము చేరి పరమప్రియుడైన ఆ దేవుని భజనముచేతను సంకీర్తనములచేతను అచ్చటి ప్రత్యణువును పవిత్రము చేసెను. అంతకు పూర్వము ఆమె హృదయముపై నిర్గుణవాద ప్రభావముకలదు. అప్పుడామె 'గగన మహలు' లో 'శూలశయ్యా' పై ప్రియునితో గూడి శయనింపగోరినది. కాని బృందావనము చేరిన పిమ్మట జీవగోస్వామి రూపసనాతనుల చైతన్యమతమునకు చెందిన ప్రేమ పద్ధతిని, సూరదాసుని వల్లభ సంప్రదాయమునందలి మధుర సఖ్యభావములను ఆకళించుకొనెను. నాటినుండి ఆమె క్రొత్త మీరా. ద్వాపరమందలి సర్వగోపికలును, ఈమెగా నవతరించి శ్రీ కృష్ణ ప్రేమ వారాన్నిధిని మునిగి పారముచేరి, తల్లీలాపారమ్యమును లలిత లలితముగా మృదుల మృదులముగా, అచ్ఛమగు స్త్రీ హృదయముతో, వెన్నవంటి నుడికారపు సొంపుతో పాడి బృందలోని దశదిశలను ప్రతిధ్వనింప జేసినది.

'విక్రమ శకపు ౧౬౦౦ ల ప్రాంతమున ఆమె బృందను వీడి ద్వారక యందలి 'రణఛోడ' మందిరము చేరెను. ఆనాటికి ఆమె రమ్య కీర్తనలు నలుదెసల వ్యాపించెను. భక్త శిఖామణులగు హిత హరివంశ, హరిరామ్ వ్యాస్ మొదలగువారు ఆమె దరిజేరి ఆమె భక్తి

భావమునకు ముగ్ధులై అంజలి ఘటించుచుండిరి. తేర్చిన తేనె తేటల బుగుడించు గానముతో మెదిపి హృదయములందలి అమాయికమై పవిత్రమైన భక్తి భావమును శారదచంద్రికవలె చల్లగా ప్రసరింపజేసిన మీరా జన్మము ధన్యము. ఆమె రచనలు హిందీ సాహిత్య వీధులందాచంద్రార్కము మురళి గోపాలుని కాలియందెలరవళుల మొరయించుచునే యుండును. ౧౬౩౦ ప్రాంతమున ఆమె భౌతిక జీవితమును చాలించుకొన్నది.

హిందీ పద సాహిత్యమున ఆమెకుగల స్థానము ఎనలేనిది. ఆమె భావములు అకృత్రిమ రత్నములు. సూరదాసువలె ఆమె యెప్పుడును 'కూట పదములు' రచింపలేదు. మరి అతని రచనలలో 'అద్భుత ఏక అనూపమబాగ్' 'ఉపమా ఏ కనసైన గహి' మొదలగు పదములందున్న కావ్యకళా చమత్కారములు ఆమె పదముల నెచ్చటను గానరావు. కావ్యచమత్కారములు, తనకును తన ప్రియునికిని అడ్డువచ్చు శబ్దజాలము ఆమెకు గిట్టనే గిట్టదు. భావము సూటిగా బైలువెడలి కృష్ణుని యురమున నూలలు మాలలుగా విరియుటే యామె లక్ష్యము. అది యామెకు అప్రయత్న సిద్ధము.

ఈమె జీవితమందలి జనశ్రుతులు : మేవాడ్ రాణా యీమెకు పాముతోడి పెట్టె విషపాత్ర మొదలగునవి పంపుట, తులసీదాసు కీమె పత్రము వ్రాయగా అతడు 'జాకే ప్రియన రామవైదేహి' అను పదముతో ప్రత్యుత్తరమిచ్చుట; జీవగోస్వామికి ఈమె 'గోవిందుడొకడే పురుషుడు' అని తీక్ష్ణముగా జవాబిచ్చుట, మొదలగునవి పుక్కిటి పురాణములేయని డా. కృష్ణలాలుగారి నిశ్చితాభిప్రాయము.

తరువాతి వారీమెను తమతమ సంప్రదాయముల పాలొనరించుకొ జూచిరి కాని, పరమ ప్రేమమార్గమే యీమెదనుట నిష్కృష్టార్థము. ఈమె జీవితమున గురుదీక్షా సంస్కారములు కానరావు.

ఈమె రచించిన ప్రతి పదము భక్తి రస భోగ్యమైనను.

"మేరేతో గిరిధర గోపాల దూసరన కోయీ
బసో మేరే నైనన్ మే నందలాల్
జోగి మతజా మతజా
హేరీ మైతో ప్రేమదివానీ
మ్హారే చాకర్ రాఖోజీ"

మొదలగునవి అత్యంత ప్రసిద్ధములు. వాని కన్నిటికిని ఇక్కడ చక్కని అనువాదము వెలసినది.

తిరుపతి
జయ సం॥ జ్యేష్ఠ కృష్ణ చతుర్థి.
(౨౦-౬-౫౪)

రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

॥

గీతములు

मीरा गीत

१. माई मैंने गोविन्द लीनो मोल ।

మాయీ మైనే గోవింద లీనో మోల్
లీనో మోల్, లీనో మోల్, గోవింద లీనో మోల్ ॥

కోయీ కహై సస్తా, కోయీ కహై మహాంగా
లీనో తరాజూ తోల్ ॥

కోయీ కహై ఘరమే కోయీ కహై బనమే
రాధాకే సంగ ఖిలోల్ ॥

మీరాకే ప్రభు గిరిధర నాగర
అవత ప్రేమకే డోర్ ॥

२. बसो मेरे नैननमें नँदलाल ॥

బసో మేరే నైననమేం నందలాల్ ॥

మోహనీ మూరత, సాంవరీ సూరత,
నైనాబనే బిసాల్ ।
అధర సుధారస మురలీ రాజత,
ఉర బైజంతీ మాల్ ॥

మీరా పాటలు

1. మాయామాళవగౌళ-మిశ్రచాపు

నేడు గోవిందుని పిలిచితి నమ్మా
నే పిలిచితి నమ్మా
పిలిచి వాని మివుల వలచితి నమ్మా ॥

కొందఱు ప్రియమన, నొరులు సరసమన
అందాల బరిణెను కొలజూచి తులతూచి ॥

నిరుపహతి స్థలిలో, నిభృత కుంజమ్ములో
నిరతము రాధికా సంగు, శృంగారుని ॥

మీరా ప్రభు గిరిధర గోపాలుడు
మెరసి నా హృదయ మందిరమున నడయాడ ॥

2. ఆనంద భైరవి-మిశ్రచాపు

కనులలో కొలువుండురా, గోపాల ।
కనులలో కొలువుండు, నందనందన నాదు ॥

శ్రావణ మేఘము సౌరు సుభగ
మోహనమౌ మేనితీరు
చేరదేసి కనుల చిలిపి చూపులురల
సుధజిందు మోవిపై, సొబగొందు మురళితో ॥

ఛుద్ర ఘంటికా కటితట సోభిత,
నూంపుర సబ్ద రసాల్ ।
మీరా ప్రభు సంతన సుఖదాయీ
భగత బఛల గోపాల్ ॥

३. जोगी मत जा, मत जा, मत जा

జోగీ మతజా, మతజా, మతజా
పాఁయి పరూఁ మై చేరీ తేరీ హూఁ ॥

అగర చందన కీ 'చితా రచూంగీ
అపనే హాథ్ జలా జా ॥

జల ఖల భయీ భసమకీ ఢేరీ
అపనే అంగ లగా జా ॥

మీరా కే ప్రభు గిరిధర, నాగర
జోతీ మే జోతీ మిలా జా ॥

४. बादल देख डरी हो, स्याम !

బాదల దేఖ డరీహో, స్యామ ! మై బాదల దేఖ డరీ ।

కాలీ పీలీ ఘటా ఉమడీ బరస్యో ఏక ఘరీ ।
జిత జావూఁ తిత పాణీ పాణీ హుయి సబ భూమ హరీ ॥

మొలనూలి మువ్వలు మొరయ, మంజు
నూపుర రవళితో నొరయ
మీరా ప్రభు సజ్జన సుఖదాయీ
ఏల జాలము భక్తవత్సల గోపాల ॥

౩. సింధు భైరవి—మిశ్రచాపు

వలదోయి, వలదోయి, జోగీ, పోవ
అడుగు దమ్ముల బడి, యడలు దాసి వీడి ॥

అగురు చందనముల నమరింతు నా చితి
చేతులార అగ్ని దరి కొల్పకే, యరుగ ॥

సెగడు మంటలోన నిలువెత్తు నాబూది
నిండు కరుణ, మెయినిండుగా నలదకే ॥

మీరా ప్రభు గిరిధర గోపాలక
మేళవింపక నీ జోతిలో నా జోతి ॥

4. ఆభేరి—మిశ్రచాపు

జలదముగని జడసితినే, శ్యామ ।

పసుపు కొంగుల నలుపు బలసి బయలు గప్పిమ్మ
పరిపి పొదివి పొదివి విరతి నెఱుగని, శ్యామ ॥

జాకో పియ పరదేస బసత హై
భీజాఁ బహార ఘరీ ।
మీరా కే ప్రభు హరి
అవినాసీ కీజో ప్రీత ఖరీ ॥

५. करुणा सुणो श्याम मेरी

కరుణా సుణో స్యామ మేరీ ।
మైతో హోయ రహీ చేరీ తేరీ ॥

దరసణ కారణ భఈ బావరీ
బిరహా బిథా తన ఘేరీ ।
తేరే కారణ జోగణ హోంగీ
దూంగీ నగ్రిబిచ ఫేరీ ॥
కుంజ-బన హేరీ-హేరీ ॥

అంగ బభూత గలే మృగఛాలా
యో తన భసమ కరూఁ రీ ।
అజహుఁ న మిల్యా రామ అవినాసీ
బన-బన బీచ ఫిరూఁ రీ ॥
రోవూఁ నిత టేరీ-టేరీ ॥

ఎందుబోయినగాని సందడించు జలము
లందు దోగిన పుడమి హరితమ్మగా, శ్యామ ॥

పరదేశి ప్రియు జేర నరిగి వాకిట నిలువ
జడి గొల్పి దీనను తడియ జేసెడి, శ్యామ ॥

మీరా ప్రభు హరి యవినాసి సవరింప
గాటంపు ప్రేమనే కరగి మిగులగ, శ్యామ ॥

5. శుద్ధసావేరి–మిశ్రచాపు

కరణించి మొరవిన రారా శ్యామ
చరణ దాసి నేరా ॥

దరిసెన మెన గోరి కోరి కాతరనైతి
వలచి వసివాళ్లైతిరా ।
సరసుడ, నీకయి యరసి జోగి నాచు
వాడ వాడ తిరిగేరా, వనవీధులందు
కుంజ కుంజము నెమకేరా ॥

అజినము మెడదాల్చి, యొడల బూది నలది
ఒడలె బూది గలిపేరా ॥
అందగాని పొందకే రాము నవినాసి
అడవుల బడి పోదురా, కడలేనివగను
వల వల వా పోదురా ॥

జన మీరాకూఁ గిరిధర మిలియా
దుఖమేటణ సుఖభేరీ ।
రామ రామ సాతాభయి ఉరమేఁ
మిటగయీ ఫేరా ఫేరీ ॥
రహూఁ చరనని తర చేరి ॥

६. या ब्रज में कछु देख्योरी टोन ॥

యా బ్రిజమే కఛు దేఖ్యోరీ టోనా ॥

లే మటకీ సిర చలీ గుజరియా
ఆగే మిలే బాఖా నందజీకే ఛోనా ।
దధికో నామ బిసరిగయో ప్యారీ
'లే లే హురీ కోవు శ్యామ సలోనా' ॥

బ్రిందాబన కీ కుంజ గలినమే
ఆంఖ లగాయ గయో మన మోహనా ।
మీరా కే ప్రభు గిరిధర నాగర
సుందర స్యామ సుఘుర రసలోనా ॥

७. मै जाण्यो नाहि प्रभु मिलण कैसी होय री ।

మై జాణ్యో నాహిఁ ప్రిభు మిలణ కైసీ హూయరీ ।
ఆయే మెరే సజనా ఫిర గయే అంగనా
మై అభాగణ రహీ సోయరీ ॥

మీరా గిరిధరు గలియు వంతలెడలి
సంతసమ్మొ బలసేరా ।
అణు వణువున తనువు తనిసి శాంతి విరిసి
రాక పోక సమసెరా, నాగరుని చరణ
దాసిగనే వెలసేరా ॥

6. కాపీ–ఆది

వింతలు వింటివటే, చెలీ
వింతలు వింటివటే ।
వ్రేపల్లియలో ముసి ముసి నవ్వుల ॥

గొల్లభామ పెరుగమ్మ బోయెనే
గోవిందుడు దారి తారసిలెనే ।
అవునే ! అమ్మెడి దధినే మరచి
“కొనుడో శ్యామసుందరు కొను”డనెనే ॥

బృందావనిలో కుంజ కుంజమున
మన మోహను లోకనము లెగసెనే ।
మీరా ప్రభు గిరిధారి నాగరుని
కన్నుల ప్రణయ మాధురులు నిండెనే ॥

7. ముఖారి–మిశ్రచాపు

ఏ లీల ప్రభు గలియ గలనో, తెలియనే । నే ।
చెలువు డంగణము చేరబారి మరలె,
చెలియ, చెయుపనగాక, నానిదుర కదెయదనా ॥

ఘారూంగి చీర కరూఁ గల కంథా
రహూంగీ బైరాగణ హోయ రీ ।
చుడియాఁ ఫోరూఁ మాంగ బఖేరూఁ
కజరా మై డారూఁ ధోయ రీ ॥

నిస బాసర మోహి బిరహ సతావై
కలన పరత పల మోయరీ ।
మీరాకే ప్రభు హరి అబినాసి
మిల బిఛడో మత కోయరీ ॥

८. मैं बिरहिन बैठी जागूँ

మై బిరహిన బైఠీ జాగూఁ,
జగత సబ సోవేరీ ఆలీ ॥

బిరహిన బైఠీ రంగమహలమే
మోతియనకీ లడ్ పోవే ।
ఏక బిరహిన హమ ఐసీ దేఖీ,
అఁసువన మాలా పోవే ॥

తారా గిన-గిన రైన బిహానీ,
సుఖకీ ఘడీ కబ ఆవే ।
మీరా కే ప్రభు గిరిధర నాగర
మిలి కే బిఛుడ్ న జావే ॥

९. सखी मेरी नींद नसानी हो

సఖీ మేరీ నీంద నసానీ హో ।
పివకో పంథ నిహారత సిగరీ రైన బిహానీ హో ॥

చీర చింపులు వెట్టి, చెఱగు మెడను జుట్టి,
జోగినై సోలయుదునే ।
గాజులెల్ల విఱిచి, కలచి పాపట జెఱిచి...
కనుల గాటుక గడుగ, కాంత, యే మార్గగనే ॥

ఏచి విరాళి నన్నె చెడి రేబవలు
శమి యింపదే నిముసమేని ।
మీరా ప్రభు హరి యవినాసి నెనపిన
మెలత, అనగి పెనగి విడివోనె, గడియేని ॥

8. ఆభేరి—ఆది

విరహిణి నే కునుకేని యెఱుగనే
జగము నిదుర గూరేనే ॥

విరహిణి యొర్తుక రంగ మహాలులో
ముత్తెసరుల గూర్చెనే ॥
విరహిణి యొర్తు నా యెఱుకలో సరలు న
ఖ్రివుల మాల గ్రుచ్చెనే ॥

తారల యెన్నుచు నిశిగడచేనే
మంచి గడియ మరి వచ్చేనా ।
మీరా ప్రభు గిరిధారి నాగరుని
గలసి సుకము తువనందేనా ।

9. షణ్ముఖ ప్రియ—మిశ్రచాపు

నిదురన్న నేమో మఱచితినే, ప్రియుని
ఎదురు తెన్నులు చూడ, కదల సాగిన రేలు ॥

సబ సఖియన మిల సీఖదయీ, మై ఏకన మానీ హో :
బిన దేఖే కలనహీఁ పరత, జియ ఐసీ ఠానీ హో ॥

అంగ ఛీన బ్యాకుల భయీ, ముఖ పివ పివ బానీ హో ।
అంతర బేదన బిరహకీ, వహ పీరన జానీ హో ॥

జ్యోఁ చాతక ఘనకోరటై, మఛరీ జిమి పానీ హో ।
మీరా బ్యాకుల బిరహిణీ, సుధ బుధ బిసరానీ హో ॥

१०. दरस बिन दूखन लागे नैन ।

దరస బిన దూఖన లాగే నైన ।
జబతేఁ తమ బిఛురే పివ ప్యారే, కబహుఁ న పాయో చైన ।

సబ్ద సునత మేరీ ఛతియాఁ
కాంపైఁ మీఠే లాగే బైన ।
ఏకటకటకీ పంథనిహారూఁ,
భయీ ఛమాసీ రైన ॥

బిరహ బిథా కాసోఁ కహుఁ సజనీ,
వహగయీ కరవత నైన ।
మీరాకే ప్రభు కబహో మిలోగే,
దుఖమేటన సుఖ దైన ॥

११. पपइया रे पिवकी वाणि न बोल

పపయియారే పివకీ బాణి న బోలో ।
సుణి పావేలీ బిరహణీ రే థారీ రాలేలీ పాంఖ్ మరోడ్ ॥

చెలులు చెవి నిల్లుగా పోరువెట్టిన నేమి
కొలువుని గనలేమి యుమ్మలించునె మనసు ॥

నవసి సొలసిన తనువు, ప్రియుజేరు పేరెలుగు
పోవయు విరహిణి యులివు, తెలియరానిదయేమొ ॥

జలము బాసిన మీను, జలదార్థి చాతకము
విరహ కాతర మీరా, వివశ చేతన, చెలియ ॥

10. తోడి—మిశ్రచాపు

పరిసెనమే లేక నెఱనొచ్చెనే కన్ను
సరసు బాసిన దాడి నెమ్మనోచనె, ప్రియుని ॥

వాని యలికిడి చాలు, ఉల్లముప్పొంగునె,
పలుకు తీయము లొల్కునే ।
వాని పయనము దారి పడిగాపులుందునే
రేయి యుగమై వేచునే, ప్రియుని ॥

విరహ తాపము పేర్మి నేమనందునె, కనుల
ఱంప కోతలు చెరగునే ।
మీరా కుందు బాయ సుక మెనయగ ప్రభువు
చేరువెన్నడు కలుగునే, ప్రియుని ॥

11. కమాసు—మిశ్రచాపు

కూయి మానవె కోయిలా, ప్రియుబాణి
రేయి విరహిణి వినిన, కనలి కంఠము సలుపు ॥

చాంచ్ కటావూం పపయియారే ఊపరకాలో రలూణ ।
పివ మేరా మై పివకీ రే తూ పివకహై సమూణ ॥

థారా సబద సుహావణారే జో పివ మేలా ఆజ ।
చాంచ్ మంఢావూం థారీ సోవనీ రే తూ మేరే సిరతాజ ॥

పీ్రతమకూం పతియాం లిఖూం రేకాగా తూం లేజాయ్ ।
జాయి పీ్రతమ జాసూం యూం కహైరే థారి బిరహణ ధానన ఖాయ్ ॥

మీరా దాసీ బ్యాకులీరే పివ కరత బిహాయి ।
బేగ మిలో ప్రభు అంతరజామీ తుమబిన రహ్యానజాయ్ ॥

१२. हो गये स्याम दूजके चन्दा

హో గయే స్యామ్ దూజకే చందా ॥
మధువన జాయి రహే మధు బనియా
మీరా కే ప్రభు గిరిధర నాగర,
అబలో నేహ పలో కఛు మందా ॥

హామ పర్ డార్యా ప్రేమ కే ఫందా ॥

१३. डारि गयो मन मोहन पासी।

డారి గయో మన మోహన పాసీ ।

అంబాకీ డాల కోయిల ఇకబోలై
మేరో మరణ అరుజగ కేరీ హాంసీ ॥

తెచ్చి చంచువు చిదిమి, అదుము కొరము, వినవె
ప్రియుకేను, నా కతడు, నడుమ నీవెవతవే ॥

స్వరము మధురమె సరస వరపుల దొరయున్న
చంచు శోభిల పసిడి పొదుగింతునే, యిపుడు ॥

ప్రియతమునకు లేఖ నందించి తెలుపవే
విరహార్తి చెలి, పెదవి మెదుకే చేరుపదనవే ॥

వనరు దాసి మీరా కేవేళ ప్రియుజపమె
మనసు దెలిసిన సామి నెనయక మనదింక ॥

12. కాంభోజి—ఆది

అమవస నెలగా కానేలరా ।
కనుజూపులకే కరవేలరా ॥

మధువన మేగెనవు మాధవా
మమ్మేల మలుప నీవలపుటురుల ॥

మీరా ప్రభు నాగర గిరిధారి
మే కొన్న ప్రేమ పొంగాలె నేర ॥

13. పంతువరాళి—మిశ్రచాపు

పన్నిపోయెనె యురులు మన మోహనుడు నేడు ॥

మావి మోసుల పికము చిలికె చేసెనె గళము
చాపు మెత్తును నేను, కేరి నవ్వును జగము ॥

బిరహాకీ మారీ మై బన-బన డోలూ
ప్రాణ తజూ కరవతల్యూఁ కాసీ ॥

మీరాకే ప్రభు హరి అబినాసీ
తుమ మేరే ఠాకుర మై తేరీ దాసీ ॥

१४. हे री मैं तो प्रेम दिवानी, मेरो दरद न जानै कोय ।

హేరీ మైతో ప్రేమ దివానీ
మేరో దరద న జానై కోయ ॥

గగన మండల పర సేజ పియాకీ
కిసబిధ మిలనా హోయ ।
సూలీ ఊపర సేజహమారీ
కిసబిధ సోనా హోయ ॥

ఘాయలకీ గత ఘాయల జానై
కీజిన లాగీ హోయ ।
జౌహరీకీ గత జౌహరీ జానై
కీజిన జౌహరీ హోయ ॥

దరదకీ మారీ బన-బన డోలూఁ
బైదమిల్యో నహీఁ కోయ ।
మీరాకీ ప్రభు పీర మిటైజబ
బైద సాంవలియో హోయ ॥

వలవంతలను జివికి, కాన కోనల దిరిగి
పాసియు వారాణసి దారి బట్టుదు నమ్మ ॥

మీరా ప్రభు హరి అవినాసి గిరిధారి
రారాజు తనదాసి సుజ్జగించున యేమె ॥

14. హిందోళం—మిశ్రచాపు

ప్రేమ జేసిన వెఱ్ఱినే, నా బాధ
నేమి తెల్పిన నేరికే ॥

ఆకాసమున ప్రియుడు, సవరించచేసె శయ్య
అనువేనకే వాని గలియ ।
అలుగు మొనల బొంత అమరింతునే కనుల
గదురునే సుంతేని నిదుర ॥

నొచ్చి నాతడె నొవ్వ నెఱుగు, నావగ లెఱుగ
నొచ్చు నాతని గాననే ।
రవల నైజము దెలియు రవల వణిజుడె నన్ను
దెలియు వణిజుని జూడనే ॥

ఆర్తి పెల్లున యడవి యడవి గాలింతునె
వైద్యు నొకని గలియనే ।
మీరా రుజలెల్ల ఘనవైద్యుడా శ్యాము
పజ్జ నుండిన వెలియునే ॥

१५. घर आँगण न सुहावे, पिया बिन मोहि न भावे ॥

ఘర అంగణ న సుహావే
పియా బిన మోహి న భావే ॥

దీపక జోయకహా కరూఁ సజనీ ।
పియ పరదేస రహావే ।
సూనీ సేజ జహరజ్యూఁ లాగే,
సిసక సిసక జియ జావే ॥
నైణ నిందరా నహీఁ ఆవే ॥

కదకీ ఊభీ మై మగజోవూఁ
నిసదిన బిరహ సతావే ।
కహాకహూఁ కఛు కహాత న ఆవే
హీవడో అతి ఉకలావే ॥
హరీ కబ దరస దిఖావే ॥

ఐసో హై కోయీ పరమసనేహీ
తురత సనేసో లావే ।
వాబిరియాఁ కదహోసీ ముఝకో
హరి హఁస కంఠలగావే ॥
మీరా మిలి హోరీగావే ॥

१६. अब तो निभायाँ सरेगी, बाँह गहे की लाज ॥

అబతో నిభాయాఁ సరేగీ
బాఁహ గహేకీ లాజ్ ॥

15. నీలాంబరి–మిశ్రచాపు

వెలితియే గనుపించెనే, ప్రియుఁ లేమి
వెలవెల్లనై తోచెనే।
పీటలోన, వెలిచోటిలో, నేవేళ ॥

వేనికై యింక దీపమ్మిడుదు నె యింట,
పరదేశముల రాజు తా రాడఁగా।
వాని పరుండని విరిశయ్య విసమయి
మనసు కటకటలాడెనే, కనులలో
కునుకు మసలుట లేదనే ॥

కాంతు త్రోవలు నూచి కొల్లు గుదియలు వార
రేరేపులను బాళి రాపాడెనే।
ఏమనందునె, యేమి బలుక నోరాడదె
ఎదలో నదరు గదిరెనే, హారికను
తుదనెపుడే మెదలేనే ॥

కరుణాళు వెవరేని కలరేని కృపజూపి
వేవేగ ప్రియునిందు రావించునా।
అంత పున్నెము పండి హారికాగిలింతల
మీరా నవ్వుల నేలునా, జతగూడి
హోలి నాలపించునా ॥

16. కేదారగౌళ–మిశ్రచాపు

పట్టి నందుకు సామి, పడతి మానముగాచు
నట్టి సమయము వచ్చెరా, నా చేయి ॥

సమరథ సరణ తుమ్హారీ సయియాఁ,
సగబ సుధారణ కాజ ॥

భవసాగర సంసార అపరబల,
జామే తుమహోరఝ్యాజ్ ॥

నిరధారాఁ ఆధార జగత-గురు,
తుమ బిన హోయ అకాజ్ ॥

జాగ జాగ భీరహరీ భగతన కీ
దీనీ మోక్ష సమాజ్ ॥

మీరా సరణ గహీ చరణన కీ
లాజ రఖో మహారాజ్ ॥

१७. सुनी हो मैं हरि आवन की आवाज

సునీహో మేఁ హరి ఆవనకీ ఆవాజ్
మహాల చఢ్-చఢ్ జోవూఁ మేరీ సజనీ
కబ ఆవే మహారాజ్ ॥

దాదర, మోర, పపఇయా బోలై
కోయల మధురే సాజ్ ।
ఉమంగ్యో ఇంద్ర చహూఁ దిసిబరసై
దామణి ఛోడీ లాజ్ ॥

అన్నిసేతువు నీయండజేరితి లేక
ఆవసరములు దీర ఆదుకోర, తరుణి ॥

భవమన్న మున్నీరు గడవ నోపనురా
నిన్నెగాని యితర తరణి నెన్ననురా ।

అనవల కాలంబమవు లోక గురువవు
